

> 8

## గోల్డ్ మార్కెట్ క్రాష్

భారీగా తగ్గిన పసిడి.. ఒక్కరోజే 1,790 డౌన్


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


శుక్రవారం FRIDAY 8.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 133 ॥ వెల (Price) రూ.6.50 | సప్తమి


శుక్రవారం, సూర్యోదయం: 6-18, సూర్యాస్తమయం: 5-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి రాత్రి 11-56 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ పగలు 12-02 వరకు, తదుపరి శ్రవణం. వర్జ్యం: సాయంత్రం 4-01 నుంచి సాయంత్రం 5-36 వరకు. రాహుకాలం: ఉదయం 10-34 నుంచి పగలు 11-59 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-35 నుంచి ఉదయం 9-20 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-22 నుంచి పగలు 1-07 వరకు. అమృతకాలం: రాత్రి 1-30 నుంచి రాత్రి 3-05 వరకు. యాజ్ఞవల్క్య జయంతి.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# తప్పుచెయ్యలేదు.. బెదిరేదేలేదు

# దేనికైనా రెఢీ!

**బ్రాండ్ ఇమేజ్ మేం పెంచితే**

**బ్యాడ్ ఇమేజ్ మీరు తెచ్చారు**

- ప్రపంచస్థాయి గుర్తింపు కోసమే ఫార్ములా రేసింగ్
- సియోల్, కేప్‌టౌన్, జోహెన్నెస్‌బర్గ్ నగరాలను వెనక్కినెట్టి రేస్‌కు హైదరాబాద్ అతిథ్యమిచ్చింది
- బ్రాండ్ ఇమేజ్ పెంచడం, పెట్టుబడుల కోసమే చొరవ తీసుకున్నం.. 55 కోట్లు ఖర్చు పెట్టినం
- మున్సిపల్‌శాఖ మంత్రిగా ఆ నిర్ణయం నాదే
- దాంతో తెలంగాణకు 700 కోట్ల లబ్ధి కలిగింది
- ఈవీ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టినయ్
- ఈ-రేసింగ్‌లో తమ భాగస్వామ్యమూ ఉన్నదని అప్పట్లో కేంద్రం కూడా గర్వంగా చెప్పుకున్నది
- ఇందులో కరప్షన్ లేదు.. కాకరకాయ లేదు!
- రాజ్‌భవన్‌లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయి
- బీఆర్‌ఎస్‌ను ఖతం చేయాలని కుట్ర పన్నాయి
- ఎంత డైవర్షన్ చేసినా మేం ప్రశ్నించడం ఆపం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



"నా మీద ఎందుకు కేస్ పెడ్తరు? హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా పేరు తెచ్చినందుకా? లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకా? బెంగళూర్ దాటి ఐటీ ఎగుమతులను పెంచినందుకా? ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించినందుకా? ఎందుకు కేసు పెడ్తరు? - కేటీఆర్

## హైదరాబాద్‌ను విశ్వనగరంగా నిలబెట్టడమే తప్పా?

## ఫార్ములా ఈ-రేసింగ్‌పై ఏ విచారణకైనా సిద్ధం

## అక్రమ కేసులకు వెరవం.. జైలుకైనా భయపడం

## పాదయాత్ర చేస్తా.. ప్రభుత్వాన్ని నిలదీస్తా: కేటీఆర్

గతంలో జీనోమ్ వ్యాలీ పెడితే హైదరాబాద్ వ్యాక్సిన్ క్యాపిటల్‌గా మారింది. అట్లనే ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కు హైదరాబాద్‌ను అడ్డాగా మార్చాలనుకున్నం. అందుకే సియోల్, కేప్‌టౌన్, జోహెన్నెస్‌బర్గ్ లాంటి నగరాలను వెనక్కి నెట్టి హైదరాబాద్‌కు ఫార్ములా ఈ-రేస్‌ను తెచ్చినం. దీని నిర్వహణకు హెచ్‌ఎండీఏ ద్వారా ప్రభుత్వం రూ.55 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. కానీ రూ.700 కోట్ల వరకు పెట్టుబడులు తెలంగాణకు తెచ్చుకున్నం.

"సర్కార్‌కు టార్గెట్ కేటీఆర్ కావొద్దు. టార్గెట్ ఆరు గ్యారెంటీల అమలుండాలె. టార్గెట్ వడ్ల కొనుగోళ్లు ఉండాలె. టార్గెట్ రైతుబంధు ఇవ్వడంలో, టార్గెట్ దళితబంధు చెల్లించడంలో ఉండాలె. టార్గెట్ యువతులకు స్కూటీలు ఇవ్వడంలో ఉండాలె. టార్గెట్ కల్యాణలక్ష్మి కింద ఇస్తానన్న బంగారం ఇవ్వడంలో ఉండాలె. టార్గెట్ గురుకులాలను బాగుచేయడంలో.. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయడంలో ఉండాలె. - కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ): తాను ఏ తప్పూ చేయలేదని, ఉడుత ఊపులకు బెదరనని, అక్రమ కేసులకు, జైళ్లకు భయపడనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు స్పష్టంచేశారు. 'ఫార్ములా-ఈ రేసు నిర్వహణపై ఏ విచారణకైనా సిద్ధం. అక్రమ కేసులతో, కక్ష సాధింపుతో నన్ను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతామంటే.. నేను రెడీ! రెండు నెలలు జైల్లో ఉండొచ్చి పాదయాత్ర చేస్తా' అని అన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచాలనే ఉద్దేశంతో రూ.55 కోట్లు ఖర్చుచేసి ఈ-రేస్ నిర్వహిస్తే రాష్ట్రానికి రూ.700 కోట్ల లాభం జరిగిందని చెప్పారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడం కోసం, పెట్టుబడులను ఆకర్షించడం కోసం ప్రభుత్వంలో మంత్రిగా ఫండ్ ఇచ్చినట్టు స్పష్టంచేశారు. తాము హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచితే ఈ-రేస్‌ను రద్దుచేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అంతర్జాతీయంగా > 2వ పేజీలో

**రైతుబంధు రాలేదు! రేవంత్.. నువ్వు రాకున్నా పర్లేదు**



యాదాద్రి జిల్లా సంగెం గ్రామానికి చెందిన రైతులు రేవంత్ మూసీ పాదయాత్రపై నిరసనకు దిగారు. రైతుబంధు ఇవ్వని, రుణమాఫీ చేయని సీఎం మా వద్దకు రావద్దంటూ పోస్టర్లు ప్రదర్శించారు.

## హైవే వదిలి స్కైవేలో..

- నేడు సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పాదయాత్ర
- హైవేపై కాదని హెలికాప్టర్‌లోనే ప్రయాణం
- రోడ్లపై రైతులు అడ్డం తిరుగుతారనే అనుమానం
- ఎంపిక చేసిన రైతులతోనే మాట్లాడే అవకాశం
- నిరసనకు సిద్ధమవుతున్న నల్లగొండ రైతులు
- కాళేశ్వరం మీద కసితో ఆఖరి నిమిషంలో మిషన్ భగీరథ పైలాన్ ఆవిష్కరణ రద్దు > 11



**పాదయాత్ర 8 కి.మీ. అని తొలుత ప్రచారం**

**తీరా వెళ్లేది 2.5 కి.మీ.**

## మేఘా, రాఘవపై విచారణ జరపాలి

- ఆ రెండు సంస్థలు వేల కోట్లు కొల్లగొడుతున్నయ్ > 12
- కొడంగల్, ప్రతిపాదిత మల్లన్నసాగర్ లిఫ్టుల్లో అక్రమాలు
- మంత్రిగా ఉన్న పొంగులేటి ద్వారా భారీ కుంభకోణం
- ఈడీకి కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ఫిర్యాదు

# సన్నాలకూ బోనస్.. బోగస్

- రైతులు తెచ్చేది లేదు.. ప్రభుత్వం ఇచ్చేది లేదు
- 80 కొనుగోలు కేంద్రాల్లో కొన్నది శూన్యం
- సన్నాల్లో 17% తేమ అసాధ్యమంటున్న రైతులు
- బోనస్ కోసం చూస్తే అసలుకే ఎసరనే ఆందోళన
- ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల సన్నాల అమ్మకం
- ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న రైతాంగం




నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ): ఎన్నికలకు ముందు ధాన్యానికి క్వింటాకు మద్దతు ధరపై రూ.500 బోనస్ అదనంగా ఇస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించగా, అధికారంలోకి రాగానే సన్నవడ్లకే బోనస్ అంటూ ప్రభుత్వం దబాయించింది. సన్న వడ్లకే బోనస్ అని ప్రభుత్వం ప్రకటించగానే ఇది మరో ధోకా పథకమేనని రైతులు అనుమానించారు. వారు భావించినట్టుగానే ప్రస్తుతం వానకాలం కొనుగోళ్లు జరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలకు సన్న వడ్లను తెచ్చిన రైతులకే రూ.500 బోనస్ అని తిరకాసు పెట్టింది. ఇది ఎలాగూ జరిగేది కాదని గత అనుభవాలే చెప్తున్నాయి. అయినా సరే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు సన్నవడ్లను తెచ్చి బోనస్ పొందాలంటూ చెప్తున్న మాటలన్నీ ఒట్టివేనని తేటతెల్లం అవుతున్నది. నల్లగొండ జిల్లాలో దాదాపు నెల రోజుల క్రితం ధాన్యం కొనుగోళ్లు మొదలయ్యాయి. జిల్లాలో మొత్తం 340 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో దొడ్డురకం ధాన్యం > 3వ పేజీలో

## డీఏపీకి కటకట!

- యాసంగిలోనూ తప్పని కొరత
- రాష్ట్రంలో నిండుకున్న బఫర్ స్టాక్
- కావాల్సింది 1.5 లక్షల టన్నులు
- ప్రస్తుతం ఉన్నది 10 వేల టన్నులే
- ఇప్పటికే యాసంగి పనులు షురూ
- వెతలు తప్పవంటున్న కంపెనీలు > 3

## పోలీస్ కొట్టాడని దళితుడి ఆత్మహత్య

- ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయడానికి వస్తే దాడి > 10
- అవమానంతో సజీవ దహనం
- అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్ ఎదుట బాధిత కుటుంబం నిరసన




## సర్వేపై సందేహాలెన్నో!



- కుటుంబ సమగ్ర సర్వేపై గ్రామాల్లో విస్తృత చర్చ
- ఆస్తుల వివరాల వెల్లడికి భయపడుతున్న జనం
- పథకాలకు కోత పడుతదేమోనని ఆందోళన
- సర్వేతో వ్యవసాయ పనులకు తప్పని తిప్పలు

రంగారెడ్డి, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుటుంబ సమగ్ర సర్వేపై ప్రజల్లో ఆందోళన మొదలైంది. ఒకటీ అరా కాదు.. ఏకంగా 56 ప్రధాన ప్రశ్నలతో కూడిన 75ప్రశ్నలు ఎన్యూమరేటర్లు సంధించనున్నారు. కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక తదితర వివరాలన్నింటినీ సేకరించనుండటంతో మున్ముందు అవి ఏ పరిణామాలకు దారి తీస్తాయోనన్న భయం వెంటాడుతున్నదని ప్రజలు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా ఈ సర్వేపైనే చర్చ జరుగుతుంది. ప్రభుత్వ పథకాలకు వీటినే > 10వ పేజీలో

**సర్వేపై రాహుల్-రేవంత్ తలోదారి** > 10

## నియామకాల మధ్యలో నిబంధన మార్చొద్దు

- ఉద్యోగ నియామకాలు మొదలుపెట్టాక అర్హతల్లో మార్పు చెల్లదు
- సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు > 7



## రాజీ కుదిరినా రేప్ కేసు రద్దు కాదు

- ఇరు పక్షాల మధ్య సయోధ్య కుదిరినా విచారణ జరగాల్సిందే
- రాజస్థాన్ కేసులో సుప్రీం ఆదేశం
- హైకోర్టు తీర్పుపై అసహనం > 7